# బావ వరస!!

★

రచన : "వాహిని"



సాయంత్రం ఐదున్నర కావస్తుంది కాబట్టి షికారుకని స్కూల్ వైపు బయలుదేరాను. ఉద్యోగం దొరికి ఈవూళ్ళో టీచర్నైనప్పటినుండి ప్రతి రోజూ ఆలా వెళ్ళడం ఓ అలవాటయింది. ఏ రోజున్నా వీలుపడక ఆ స్కూల్ గ్రవుండ్లో కాలక్షేపం చేయకపోతే ఎట్లాగో అనిపిస్తుందా, రాజు. నాకూ ఆ గ్రవుండ్ కలాంటి అవినాభావ సంబంధ మేర్పడింది.

నే వెళ్ళిన కాస్సేపనంతరం 'ఏం బావా!' అంటూ కాశీనాథం వచ్చి నా ప్రక్కనే కూర్చున్నాడు. అతడు పిలిచే తీరునుబట్టి బంధువుల బాపతనుకునేరు సుమా! బీరకాయ పీచు సంబంధమైన కలవ వీలు కాకుండా యిరువురం వేరే కులస్థులం. అయినా అతడా వరసన పిలుస్తుంటాడు. అతని వయసు నా వయసును సరిపడే వుంటుంది. ఊర్లో అతడికో కిరాణంకొట్టు మరో బట్టల షాపుంది. అతడికింకా పెళ్ళి కాలేదు. ఎందుకో కారణం తెలియదు. ఎప్పుడు మాట్లాడినా చివర్లో 'అంతేనా కాదా?', 'అవునా? లేదా?' అనే పదాలు దొర్లుతుంటాయి. అందువలన అలాటి సంభాషణ తీరు గమ్మత్తుగా యుంటుంది. ఒక్కొక్కసారి, యింటర్మీడియట్ చదివినా యింకా నిరక్షరాస్యుడిమల్లే తోస్తాడు.

'ఏం బావా! బియ్యం వగైరా సరుకులన్నీ బస్తీ నుంచే తెస్తారా మీరు?'

'అవును' అన్నాను.

'ప్రతి నెలా మీ అన్నయ్యే వచ్చి తెచ్చిచ్చి పోతాడనుకుంటాను. అవునా?'

'ఇతడేదో ఆరాలు తీస్తున్నాడేంటీ' అని మనసులోనే అనుకున్నాను. అతడి స్వభావమే ఇంత, యితరుల విషయాలంటే చెవి కోసుకుంటాడు అనుకొని మాట్లాడ కూర్చున్నాను. ఒకవేళ యితడు, నాకు తెచ్చుకొను చాత కాకపోవడంవల్ల మా అన్నయ్య చేరవేసి పోతున్నాడని భావిస్తు లేదు కదా? తలెత్తి అతనివైపు చూచాను. అతడటో చూస్తున్నాడు. దృష్టి మరోవైపు తిప్పి ఆలోచనలో పడ్డాను.

నాకు సంసారం వెళ్ళదీసే దక్షత లేదని మా అమ

నాన్న ఎప్పుడూ అనే మాటలు జ్ఞాపక మొచ్చాయ్. వాళ్ళు నన్ను పూర్తిగా ఓ అసమర్థుడి క్రింద జమ కడతా రేంటి? చిన్నప్పటినుండి అంతే వాళ్ళూ, కొట్టుకెళ్ళి ఏదన్నా తీసుకు రమ్మని చెబితే తెస్తే, 'ఆహాఁ మహా బాగా చేసుకొచ్చావ్! అంత చిన్నది కూడా తేను తెలివి లేద' నేవారు. 'ఏదో మాష్టారు గిరి దొరకబట్టి గాని లేకపోతే ఏమయ్యే వాడినో' నని యిప్పటికీ అంటుంది మా అమ్మ. మా అన్నయ్యాయితే మరీను. నెలకి సరిపడే గ్రాసాన్ని పోసిపోతూ, నన్ను జాగ్రత్తగా చూసుకొమ్మని మా ఆవిడతో ప్రతిసారీ చెప్పి పోతాడు. నేను మట్టుకు మరీ అమాయకున్నయినట్లు.

'అలా బస్తీనుండి తెస్తే రిక్షా కిరాయిలు ఎక్కువ కదూ?' మళ్ళీ కాశీనాథయే మాట్లాడాడు.

అది నిజమే అనిపించింది. ఇన్ని రోజులమట్టుకు నేను గమనించలేదు. 'అది తప్పదుగా!' అన్నాను ఆలోచిస్తూ.

ఈ వూళ్ళో సామాన్యంగా అందరూ బస్తీనుండీ సామాను తెచ్చుకొంటారు. ఈ వూళ్ళో దుకాణా లేవా? లేక కాదు. అలా అని యిది పూర్తిగా పల్లెటూరు అనడానికి వీల్లేదు. ఆవరకు చిన్నచిన్న హోటల్ లున్నాయ్. రెండు బట్టల దుకాణా లున్నాయ్. చిల్లర దుకాణా లున్నాయ్ ఓ పదివరకు. దానిగ్గూడా గిరాకీ ఉంటుంది. బస్తీ ప్రక్కనే ఉండబట్టి అటు పోయి తెచ్చుకోవడం అలవాటు ఈ వూళ్ళో వారికి.

'ఎందుకు తప్పదు! సామాను యిక్కడే తీసుకుంటే పోదూ! బస్తీ రేటుకే యిస్తాం మేముగూడా'

'అలాగా?'

'ఏది అవసరమైన ఎప్పుడు పడితే అప్పుడు నీవే తెచ్చుకోవచ్చు మంచిగా! అట్లాగైతే మీ అన్నయ్య శ్రమ కూడా తప్పుతుంది. అవును కాదా?'

అది అక్షరాల నిజమనిపించింది. ఊళ్ళో దుకాణా లుండగా బస్తీ కెళ్ళడం యెందుకూ? అనవసరంగా రిక్షా కిరాయిలు పెట్టడం మరియు ప్రతి నెలా మా అన్నయ్య పని మాలి రావడం యివ్వన్నీ నాన్ సెన్సుగా తోచాయి.

'అవుననుకో! కాని మీరు అరువిస్తారటోయ్'

'ఏఁవిటా? నీ వడగడం నే నివ్వక పోవడమూనా?'

'నీ వివ్వక పోవడం కాదోయ్! కొంచెం డబ్బు దగ్గర వెనుక ముందవుతుందని...'

'దాందేం బావా! ఇవ్వక పోతే వూరెల్లి పోతావా? కాక రెండు రోజులు వెనుకా ముందూ అంతే కాదా?

ఈ మాటలు నాకు మరీ నచ్చాయ్. ఇక్కడే అయితే మరో లాభముంది. ఏ యిబ్బంది లేకుండా అన్నీ నేనే తెచ్చుకోవచ్చు. దాంతో మావాళ్ళందరికి నేనూ సంసారాన్ని వెళ్ళ దీస్తున్నాననే నమ్మకం యేర్పడుతూంది. అప్పుడు నాపై వాళ్ళకున్న భావం పోతుంది. ఇకనుండి యిచ్చటనే సామాను తీసుకోవాల్నని నిర్ణయించుకొన్నాను.

అదే అతనితో చెప్పి యింటివైపు నడిచాను.

'అవును యివాళా సాయంత్రం కాఫీ తాగనె లేదు కదూ!' నాలుగున్నరకి స్కూలునుండి యింటి కెళ్ళగానే కాఫీ కప్పందించే మా ఆవిడ! నేడు పంచదార లేదంటు ఎగనామం బెట్టింది. ఈ పాటికి ప్రక్కింటివారి వద్దనైనా బదులు తెచ్చి రెడీ చేసుండొచ్చు ననుకొని గబగబా అడుగులు వేశాను.

అన్నయ్య ఈ నెల యింకా రాలేదేంటి చెప్మా? ఛ! ఛ! అన్నయ్య నెలకాస్త ఆలస్యంగా వస్తే చాలు యింట్లో అన్నిటికి యిరకాట యేర్పడుతుంది. అహాఁ, కాశీనాథం అరువు కూడా యిస్తాడుటగా. ఇక ఎలాంటి సమస్య లుండ వనుకొంటూనే యిల్లు చేరుకున్నాను.




'ఇదిగో నిన్నే! తొందరగా కాఫీ పట్రా' అంటూ వంటింట్లో ఉన్న మా ఆవిడను కేకేసి పడక్కుర్చీలో కూలబడ్డాను.

ఓ మూన్నిమిషాల నంతరం మా ఆవిడ ఆవైపు రావడంతో తలతిప్పి అటు కేసి ఆశగా చూశాను.

కాని, మా ఆవిడ వుత్తి చేతుల్లోనే రావడం జూసి, 'కాఫీ ఏదీ?' అనడిగాను నిరాశ జెందుతూ.

దానికి మా ఆవిడ వేళాకోళంగా నవ్వుతూ 'బలే వారే! అప్పుడే చెప్పాగా నేటితో పంచదార డబ్బా ఖాళీ, అని ఇంతలోనే మీరు తెచ్చేశారేంటీ చేయ డానికి?' అన్నది.

'నేను తేలేననే గదా నీవలా అనేది! ఇక యిప్పటినుండి నేనే తెస్తా మన క్కావలసిన సామా నంతా. అప్పుడు మాటిమాటికి నీవు వేళాకోళ మాడవ్'

ఎల్లప్పుడూ...

PHONE: 21962

DHANALAKSHMI
BANIANS

DHANALAKSHMI
TWIN STAG
HOSIERY MILLS

"ధనలక్ష్మి" బనియన్లు—జెట్టీలు
కలర్ శర్టులనే వాడండి!
మా ప్రత్యేక తయారింపులు:—
* ధన్‌లోక్ * కిమ్మత్ * ఫ్లోలెట్
: వివరములకు :
ధనలక్ష్మి హోసియరి మిల్స్,
16, పార్క్ రోడ్డు :: తిరుపూరు-638602

ఏమిటీ నాధైర్యం అని కాబోలు నావైపు వింతగా చూసింది మా ఆవిడ.

'అలా చూస్తావేం? బస్తీకి పోయే అవసరం లేకుండానే యిక్కడే బస్తీరేటుకే తేగలను తెల్సా? రిక్షా కిరాయిలు తప్పుతాయ్. మా అన్నయ్య శ్రమ పడ్తూ యిక్కడికి రావలసిన అవసర ముండదు. ఇంకే మన్నా అంటే అరువు గూడా యిస్తా నన్నాడు కాశీనాధం. ఎలాగుంది మా వ్యవహారం' మంటూ గర్వంగా మా ఆవిడ వైపు చూశాను.

'ఓః మీ వ్యవహారాని కేం' అంటూ మా ఆవిడ విరగబడి నవ్వడం మొదలెట్టింది.

నాలో వుత్సాహం నీరుగారిపోయి వుక్రోశం వచ్చింది. 'మీ రెంత అమాయకులండీ!' అలా నవ్వుతూనే అంది.

'స్టాపిట్'

నా గద్దింపుకి ఒక్కసారిగా వులిక్కిపడి నవ్వాపు జేసింది. 'నేనమాయకణ్ణేం గాను! అంత బాగా చేసుకొస్తే సంతోషించాల్సింది పోయి అమాయ కుణ్ణంటావా? అమాత్రం తెలివుండక్కర్లా?'

'ఆ సంగతేదో మీ అన్నయ్యే చూసుకుంటాడుగా! కాకపోతే మరెందుకండీ శ్రమ?'

'శ్రమా లేదు! గిమా లేదు! యిప్పటినుండి మన క్కావసలసిన సామాను నేనే తెస్తాను'

'మీయిష్టం' మంటూ అంతటితో సంభాషణాపు జేసి వంటింట్లో కెళ్ళిపోయింది.

మరునాడే కాశీనాధం కొట్టు కెళ్ళి ఆ నెలకి అవసరపడు వస్తువులన్నీ కొన్నాను. బియ్యం తెచ్చే టప్పుడు 'ఎందుకు కూలీ బావా? మీ యింటిదాకా నేను తెస్తా' అంటూ కాశీనాధం అంత బరువు భుజంపై ఎత్తుకొని మా యింటివరకు మోసుకొచ్చాడు పాపం!

గర్వంగా యింటిలో అడుగుపెట్టాను. కాశీనాధం లాంటి వ్యక్తి బియ్య మరుగులివ్వడమే కాకుండా యింటి వరకు మోసుకొచ్చాడు. అంటే అతడు నాకెలాంటి విలువ నిస్తున్నాడో ఆలోచించండి! కాశీనాధ మంటే పూర్తిగా సదభిప్రాయ మేర్పడింది నాకు.

మేం వెళ్ళేసరికి మా ఆవిడ యింటిలో లేదు. ఎవరింట ముచ్చట కొనసాగిస్తుందో? బియ్యం సంచి యింటిలో పెట్టి వెలుపలి కొచ్చాం యిద్దరమూ.

ఇంటి ముందర మా ఆవిడ పెట్టిన పొట్ల చెట్టు కాయలు బాగానే కాసింది. దాని ప్రక్కనే ఉన్న బీర చెట్టు పిందెలు వేసింది. పొట్ల చెట్టుపై కన్ను బడ్డట్టుంది.

'పొట్లకాయలు పడుతున్నాయా బావా?' చెట్లును చూస్తూనె అడిగాడు కాశీనాథం.

ఇంకో సమయంలో నైతే కళ్ళు కనబడ్డం లేదాయ్ అనెవాడ్నీ! కాని 'పడుతున్నాయ్‌గా' అన్నాను.

'మా బామ్మకి ఈ కాయ పచ్చడితో తినాల్నని పిస్తుందాట. రోజూ అడుగుతుంది ఎక్కడైన తెమ్మని. రెండు పిందెలు తెంపిస్తావా బావా?'

ఇంకొకరైతె చస్తే యిచ్చేవాన్ని గాదు. ఎందుకంటే మా ఆవిడ వాట్ని ప్రాణ ప్రదంగా కాపాడుతుంది. ఇంతవరకూ మేమే వండుకోలేదు.

అయిన ఆ భాగ్యానికి లేదనడ మెందుకని 'తెంపుకో' అన్నాను. ఉన్న కాయలన్నీ తెంపుకొని చక్కా వెళ్ళాడు. నేను చూస్తూ నిల్చున్నాను. నా కెట్లాగో అనిపించింది. అతడలా వెళ్తుండడమూ మా ఆవిడ రావడమూ ఒకే సారి జరిగాయ్.

బోడిగానున్న చెట్టువేపు చిత్తర పోయి చూస్తూనె, నాకేసి చూపు మరల్చింది.

తుఫానులాంటిదేం సంభవించబోదు గదా అను కొంటూ కాస్త కలవరపడ్డాను.

'నాకు తెలుసండీ! ఈ కోమటివాళ్ళు ఏమీ ఆశించంది మనకు సహాయం చేయరని. అయిన ఇతని కన్ను మన కాయలమీదే పడాలా?' పుణ్యం, కాస్త శాంతంగానె అంది.

'పోనీలే లక్ష్మీ! రెండు కాయలు' అన్నాను సంభాషణని మార్చాలని.

'కాదండీ! మనం వండుకోంది మరొకరి కిస్తారుటండీ! అని 'ఆఁ...ఖర్చెంతయిందండీ సామానుకి'

(తరువాయి 75-వ పేజీలో)



## ★ ముచ్చులేని జాబిలి ★

★

కనిపించే ప్రతి పాపా
భగవానుని రూప మెవే
కనుపించని భగవానుడు
పసి పాపగ వెలసెనువే!
చిలిపి చిలిపి కన్నులతో
ముదమారగ పరికించును
చల్లనైన నవ్వులతో
కొల్లగొట్టు ప్రతి హృదినీ!
తీయనైన మాటలతో
హాయిని విరజిమ్మును
మాయమర్మ మెరుగనట్టి
మమతలనే పంచును!
మాతృత్వము నోచనట్టి
బ్రతుకూ ఓ బ్రతుకే?
పాపాయిని కనడమంటె
భగవానుని కనడమే!

(మిత్రులు శ్రీ చలపతి రావుగారి మనుమడిని చూసినప్పుడు కలిగిన హృదయ స్పందన!)

—మాస్టర్ రవి.

వెళదాం తల్లి. "ఈ మున్నాళ్ళలో మనిద్దరి మధ్య ఎంతట విడదీయరాని బంధమేర్పడింది."

వెళ్తున్నా బాబు వెళ్తున్నా చదువుకున్న వారని, అన్ని తెలిసినవారని మీలో కుల, మత భేదాలుండవని మంచివారని అనుకున్నా బాబు. అంతా నాదే పొరపాటు బాబు. మీరు ఎంత చదువుకున్నా మీరూ, మీ అంతస్తు ఎంత ఎత్తు ఎదిగినా మనసు ఎదగలేదు బాబు అది కుంచించుకుపోయింది. ఈ మూఢ నమ్మకాలు, ఆచారాలు వెనుకటివారిలోనే అనుకున్నా కాని మీలో నేటి యువతరంలో కూడా వున్నాయని ఇప్పుడే తెలిసింది. దేశాన్ని ఉద్ధరించే యువతరం, ఈ యువతరానికి ఇటువంటి భావాలు, భేదాలున్నప్పుడు ఇంకా దేశం ఏం ముందుకుపోతుంది. చదువుకుంటే చాలదు బాబు సంస్కారం కావాలి. సాటి వారిని ఆదరించె సహనం వుండాలి బాబు. కాలం మారింది మనుషులు మారారు, మనుషుల నడివడి మారింది అన్నారు. కాని వేళ భాషలు కాదు బాబు, రావాలి మార్పు రావాలి. కుల మత భేదాలు పోవాలి. సమానత్వం పెంపొందాలి కేవలం అభ్యుదయం అంటు నినాదాల వరకే ఉండిపోకూడదు ఆచరణలో పెట్టాలి అప్పుడే దేశం బాగుపడుతుంది. అంతవరకు ఇలాగే వుండిపోతుంది బాబు.

వెళ్తాను బాబు వెళ్తాను.

సాయం సంధ్య వేళ బాలభానుడు క్రమ క్రమంగా మాతృ గర్భంలోకి వెళుతున్నాడు. పూజారి రామయ్య అమ్మాయిని తీసికొని వెళుతున్నాడు.

★

(25వ పేజీ తరువాయి)

అంది. అంతా లెక్క చూడలేదు గాని వంద రూపాయలు యిచ్చి వచ్చాను. నలుబయో యాబయో తక్కువైతే తర్వాతిస్తా నన్నాను'

'అబ్బ మీకేం తెలీదండీ! వాళ్ళ దగ్గర ముందు బేర మాడి తర్వాతే తీసుకోవాలండీ. తర్వాత వాళ్ళు అన్నంత యివ్వాల్సి వస్తుంది. రేపు బిల్లెంతయిందో అడిగి తెల్సుకోండి'

'అట్లాగేలే' అన్నాను.

మరునాడు స్కూల్ గ్రవుండ్‌లో కాశీనాథం కలిశాడు. నిన్న మొన్నటివలె గావుండా, లాటరీలో లక్ష రూపాయలు వచ్చిన నిర్భాగ్యుని మొహానికి, పిల్లలు లేరు లేరు అనుకున్న వ్యక్తికి భార్య గర్భం ధరించి తొమ్మిది నెలలు నిండి పురిటి గదిలో భార్య, భర్త వెలుపల పుదాసీనంగా పచార్లు చేస్తుండగా అబ్బాయి పుట్టేడు, తల్లి బిడ్డ క్షేమం అని వార్త అందినపుడు ఆ వ్యక్తి మొహానికి, కాశీనాథం మొహానికి సంబంధం వుందనిపించి,

'ఏఁవిటి విశేషం' అన్నాను.

'ఏం లేదు బావా! మా యింటి ప్రక్కన విశ్వనాథం లేడా అతడి పెళ్ళి ఎత్తిపోయింది' అని నవ్వుతూ చెప్పాడు.

ఆ విషయానికి నవ్వెందు కొచ్చిందో నా కర్థం కాలేదు. 'అరే! ఎందు కెత్తిపోయిందోయ్'

"ఆయిన మూల నక్షత్రాన పుట్టాడట బావా! ఎవరికయినా పీడే కదా? అవునా లేదా?"

నేను ముభావంగా కూర్చున్నాను. విశ్వనాథం యింటర్‌వరకూ నా క్లాస్‌మేంట్లు. మంచి వ్యక్తి కూడాను.

"ఏం బావా?...ఎక్కడికి?" గట్టిగా అన్నాడు కాశీనాథం.

నన్నే అనుకొని అతనివైపు చూశాను. నన్ను కాదు దారంటపోయే వ్యక్తిని పిల్చాడు. "నాలాంటి వారు ఎందరు బావలో కాశీనాథంకు" అనుకున్నాను.

"నిన్నేం జరిగిందో తెలుసా బావా?" అన్నాడు.

"ఆఁ...ఏం జరిగింది?"

"కచ్చేరీవద్దనుండి ఎడ్లు వెళ్తున్నాయ్. ముందరో స్త్రీ వెళ్తోంది. వెనకనున్న ఎడ్ల కాచేవారు ఎడ్లని పరిగెత్తించారు. ముందునున్న స్త్రీ బొక్క-బోర్లా పడింది..." అని విరగబడి నవ్వడం మొదలెట్టాడు.

నాకా నవ్వు, ఏటవాలుగానున్న పెద్ద పరుపు బండపై నున్నటి గుండును వదలితే క్రిందివరకు జారుతూ ఎలాంటి శబ్దానిస్తుందో అలా అనిపించింది. ఆ విషయానికూడా అతనలా నవ్వడమెందుకని వింతగా జూశానతని వేపు.

"అవునుగాని యిది తెల్సిందా? మా యింటికి కుడి ప్రక్కవ యిల్లుగల రామలింగంకు గుండె జబ్బట. బ్రతికేలాలేదు. రాత్రికే పట్నం తీసికెళ్ళారు. పాపం, అతనికి కెదిగిన యిద్దరాడ పిల్లలున్నారు. ఎలా గుంటాడో ఏమో!" అని సానుభూతిని ప్రకటించాడు.

"అలాగా పాపం" అన్నాను.

తర్వాత రోజుకూడా గ్రౌండులో కలిసేవాడు.

"ఏం బావా? రోజూ నాకంటే ముందే వచ్చి కూర్చుంటున్నావు" అన్నాడు.




"మరి మనకేం పనోయ్!" అన్నాను.

"నిన్న అనారోగ్యంగా వున్నాడని చెప్పాను గదూ? అయన చనిపోయాడు. తెల్లవారేముందు శవాన్ని తెచ్చారు బావా!" అన్నాడు సంతోషంగా.

"పాపం...ఛు...ఛు...ఛు" అన్నాను విచారంగా. నిన్న పాపం అన్న కాశీనాథం యివాళ ఆనందంగా వుండటం నాకు విచిత్ర మనిపించింది.

లేదా కాశీనాథం యితరులు కష్టాలుపాలై బాధపడే సమయంలో, వార్నిజూసి వాళ్ళ బాధకంటే ఎన్నోరెట్లు సంతోషాన్ని పొందుతాడు కాబోలు.

అసూయపడే అతడి స్వభావమేమిటాని ఆలోచిస్తే అసలుకే అంతుపట్టలేదు.

మీ వ్యవసాయపనులకు సాటిలేనిది!

శ్రీ మీనాక్షి

MF

* మోటారులు. * మోనోబ్లాక్‌లు. * పంపుసెట్లు.
* దీర్ఘకాలమన్నిక. * నిశ్శబ్దమైన పరుగు.
* విద్యుచ్ఛక్తి తక్కువ.

మేము సింగిల్ ఫేస్ డొమెస్టిక్ పంపులను తయారిస్తున్నాము.

: వివరములకు :

ఫోన్ : 35887

శ్రీ మీనాక్షి ఫౌండ్రి

సింగనల్లూర్ : : కోయంబత్తూరు-641005

డీలర్లు :— మేకలా ఎలక్ట్రికల్స్, 24, తంబుచెట్టి వీధి, మదరాసు-600 001

శ్రీ వెంకటేశ్వరా ఇంజినీరింగ్ కార్పొరేషన్,

నెం. 5-1-496, రాణిగంజ్, సికిందరాబాద్ (ఎ.పి.)

"చలి బాగానె పెడ్తోంది బావా!" అన్నాడు.

అది నవంబరు మాసం చలిపెట్టకుంటే వర్షాలు పడుతాయా?

"అవునోయ్ బాగానె పెడ్తుంది!" అన్నాను.

"మంచిమంచి బ్లాంకెట్స్ తెచ్చాం. అవసరముంటే మావద్దే తీసుకో బావా!"

అప్పుడు జ్ఞాపకమొచ్చింది నాకు. మా ఆవిడ రోజూ చెప్తునేవుంది బ్లాంకెట్ కోసం మా అన్నయ్యకు వుత్తరం వ్రాయమని.

"ఖరీదెంత?"

"యాభై అయిదు. కాని నీవు తీసుకుంటానంటే, నీవుగాబట్టి యాభై రూపాయలకే యిస్తాను."

అయితే మీ దుకాణంలోకి వెళ్దాంపద ఒకటి తీసుకుంటా"? నన్నాను.

నాకు నచ్చింది తీసుకున్నాను, డబ్బిచ్చాను.

మా ఆవిడ చూసింది.

"ఎంత ఖరీదు పడుతుందో చెప్పుకో" అన్నాను.

కొద్దిసేపు ఆలోచించి "నలభైఅయిదు"

నేను తెచ్చింది యాభై రూపాయలకి, కాని అప్పు కోసం.

"కరెక్ట్ నలభైఅయిదు రూపాయలకే తెచ్చాను" అన్నాను.

మా ఆవిడ సంతోషించింది తన గెస్ కరెక్టయినందుకు.

"బట్ట చాలా బాగుందండీ" అంది.

నేను పొంగిపొయ్యాను.

ఆనాటి మరునాడు నాతో పనిచేసే టీచర్ కూడా ఒక బ్లాంకెట్ తెచ్చాడు. అచ్చం నేను తీసుకున్న లాంటిదే.

"ఊరికే ఖరీదెంత?" అన్నాను.

"నలభై" అన్నాడు.

"ఎచ్చట?"

"కాశీనాథంవద్ద"

"వాట్?" అదిరిపడ్డాను. నాకు యాభై రూపాయలకిచ్చాడు, బావా! బావా!! అంటు. అతనికి లభైకి! ఎంత అన్యాయం!...ఎంత అన్యాయం!

TRADE MARK
PANJU TEX
సాటిలేని
పంజుటెక్స్
పాలిటెక్స్ హీరో
హాంకాంగ్ ఫైన్
మరియు అనేక రకముల తయారీంపులు
తయారీందువారు:
ది పంజు టెక్స్‌టైల్స్
తిరుప్పూరు-638602.

సాయంత్రం కలిస్తే ఎన్ని చీవాట్లేయాలో అని ఆలోచిస్తూ యిల్లు చేరుకున్నాను.

ఇంటికెళ్ళేసరికి మా ఆవిడ గయ్యిమని లేచింది.

"నే చెప్పలేదు! నేననుకున్నంత పనయింది. అతన్ని నమ్మకూడదంటే పట్టించుకున్నారుగాదు. మీ అన్నయ్యయితే నూటనలభై రూపాయల్లో అన్ని సామాన్లు నెలకి సరిపడేదిగా తెచ్చేవారు. మీరు వంద తీసికెళ్తిరి. ఇంకా అరవై రూపాయ లివ్వాలిట" అంది.

నేను నోరు తెరిచి అవాక్కయ్యాను.

అచ్చటుంటే మా ఆవిడ యింకేం అంటుందోనని డ్రెస్ మార్చుకుని స్కూల్ గ్రవుండుకెళ్ళాను త్వరగా.

కాశీనాథ వచ్చాక —

"ఏం బావా!" అన్నాడు.

నేను మొహం మరోవైపుకు తిప్పుకున్నాను.

"ఇవ్వాళ ఏలాగోవున్నావు బావా?"

"ఊ! జీలకఱ్ఱ" అని వినీ వినబడనట్లన్నాను.

"ఏంవిటీ బావా?"

"నా మొహం"

"నీ పద్దు చూశాను, మొన్నటి పైసలు అరవై రూపాయలివ్వాలి" అన్నాడు.

మరోసారి నోరు తెరిచాను.

నిన్ను నమ్మవద్దని మా ఆవిడ హెచ్చరించినమీదట ఆనాడే అతడు చెప్పినప్రకారం విలువతీసి లెక్క చూశాను. యాభైఅయిదు రూపాయలే తేడా తేలింది.

★